క్లుప్తంగా

నేడు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం

కె.గంగవరం: మండలంలోని పాణింగపల్లిలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలను నేడు ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ చీకట్ల సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని సొసైటీ భవనం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్లను రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

మండపేటలో క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే వేగుళ్ళ

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట పట్టణం ఏడిద రోడ్డులో సీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం బౌలింగ్ చేసి, క్రీడలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట పట్టణంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్మికులు చేస్తున్న సమ్మెకు యూటీఎఫ్, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు.

కొబ్బరి చెక్కల వేలం పాట ఖరారు



కేశవరంలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం కేశవరం గని పోతురాజు ఆలయంలో ప్రస్తుత నెలకూ, ఏడాది కాలానికి భక్తులు కొట్టే కొబ్బరికాయ చెక్కలు సేకరించుకునే హక్కుల కోసం శుక్రవారం ఆలయ ప్రాంగణం వద్ద వేర్వేరుగా వేలం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కె.నరసింహమూర్తి, ఆలయ అధికారులు శోభారాణి, ఎ.శ్రీనివాస్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేలం ప్రక్రియను వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు పర్యవేక్షించారు. కేశవరానికే చెందిన ఆళ్ల వెంకన్న ఏడాది కాలానికి రూ.51,500 కు, నెల రోజుల పాటను బొమ్మూరుకు చెందిన కొక్కినూరి కృష్ణ రూ.55,000కు పాడుకున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అల్లంపల్లి కిశోర్, నాయకులు తుపాకుల ప్రసన్నకుమార్, పురంశెట్టి శ్రీను, కూసు దొరాజీ, అరవ సూరిబాబు, మట్టా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

మంజేరు లాకులకు మరమ్మతులు చేపట్టాలి

కాజులూరు: మండలంలో కోరంగి కెనాల్‌పై మంజేరు వద్ద ఉన్న లాకులకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. గత కొన్నేళ్లుగా లాకుల తలుపులకు రంధ్రాలు, పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరుకున్నాయి. కాలువలో లెవెలింగ్ కోసం నిలబెట్టిన నీరు రంధ్రాల ద్వారా డ్రైన్‌లోకి పోతుంది. ఈ లాకులపై భాగంలో సుమారు పదివేల ఎకరాల ఆయకట్టు ఉందని లాకులు మరామ్మతుల కారణంగా నీరు వృథాగా పోయి ఏటా సాగు నీటి ఎద్దడి తలెత్తుతుందని రైతులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో లాకులకు మరమ్మతులు చేపట్టకుంటే నీరు వృథాగా పోయి దాళ్వా సాగులో ముున్ముందు నీటి ఎద్దడి ఏర్పడుతుందని రైతులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని స్థానిక రైతులు గండి వెంకటేశ్వరరావు, నల్లమిల్లి రామారెడ్డి తదితరులు కోరారు.

మారేడుబాకలో రామాలయానికి భూమిపూజ

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం మారేడుబాకలో నిర్మించే రామాలయ నిర్మాణానికి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు భూమి పూజ చేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య దంపతులు బిక్కిన గోపాలకృష్ణ, పద్మలు పూజ చేశారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ఆలయాలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, ఎంపీటీసీ చొల్లంగి సత్యవేణి, బిక్కిన చిన్నా పాల్గొన్నారు.

జగన్ మాట నిలబెట్టుకున్నారు

- ఆయనకు అండగా నిలవండి
- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- అంగరలో పెంచిన పింఛన్ల పంపిణీ



అంగరలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

కపిలేశ్వరపురం: పేదలకు ఈ ఏడాది జనవరికి పింఛను మొత్తాన్ని రూ.3 వేలకు పెంచుతానంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను నిలుపుకున్నారని, సామాజిక పింఛన్లతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌ను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కోరారు. అంగరలోని వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రూ3 వేలకు పెంచిన పింఛన్లను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, పడమర ఖండ్రిక సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, పీఏసీఎస్ చైర్మన్ గంగుమళ్ళ రాంబాబు మాట్లాడుతూ మండలాభివృద్ధికి ఎమ్మెల్సీ తోట చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 65 ఏళ్లుగా ఉన్న పింఛను అర్హతా వయస్సును సీఎం జగన్ 60 ఏళ్లకు కుదించడంతో లబ్ధిదారుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. అంగర, పడమర ఖండ్రిక గ్రామాల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ చేసిన అభివృద్ధి పనులకు, తన హయాంలో చేపట్టిన పనులపైనా చర్చించేందుకు తాను సిద్ధమన్నారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు పసలపూడి శ్రీనివాస్‌ను ఎమ్మెల్సీ తోట సత్కరించారు. పింఛన్ల వివరాలను ఎంపీడీఓ ఎం.రామకృష్ణారెడ్డి వివరించారు. కార్యక్రమంలో మండల సాగు సలహా మండలి చైర్మన్ పుట్టా కృష్ణమూర్తి, అంగర, పడమర ఖండ్రిక గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు కవల శ్రీనివాస్, పాలింగి శ్రీనివాస్, తిరునాతి వెంకటేశ్వరరావు, నేల సూర్యకుమార్, యర్రా వీరన్నబాబు, వంగా శ్రీనివాస్, గుడిమెట్ల శివరామకృష్ణ, వాసంశెట్టి వాసు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ట్యాబ్‌ల పంపిణీ



వెలంపాలెంలో విద్యార్థినులకు ట్యాబ్‌లు అందజేసిన ప్రజాప్రతినిధులు

రామచంద్రపురం రూరల్: మండలంలోని వెలంపాలెంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే బాలికల బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న 34 మంది ఎనిమిదో తరగతి విద్యార్థినులకు శుక్రవారం సర్పంచ్, రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి సుజాత చేతుల మీదుగా ప్రభుత్వం పంపిణీ చేసిన బైజూస్ ట్యాబ్‌లను అందజేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి పేదల విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారనడానికి ట్యాబ్‌ల పంపిణీ నిదర్శంగా నిలుస్తుందన్నారు. విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తుమ్మూరి సుబ్బలక్ష్మి, ఉప సర్పంచ్ సొంగ లక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, వెలంపాలెం పీఏసీఎస్ చైర్మన్ పలివెల నాగరాజు, సర్పంచ్ అంబటి తుకారం, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి టేకుమూడి సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపాల్ పావన్య, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, డిప్యూటీ వార్డన్ కొప్పిశెట్టి రేణుకాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరస్పర ఫిర్యాదులపై కేసు నమోదు

రాయవరం: ఫ్లెక్సీల వివాదంపై పరస్పర ఫిర్యాదులపై శుక్రవారం కేసులు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై జి.నరేష్ తెలిపారు. మాచవరానికి చెందిన తమలంపూడి వీరవెంకటసత్యనారాయణరెడ్డి ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం ప్రోగ్రాం నిమిత్తం వైఎస్సార్ ఫ్లెక్సీలు కడుతున్నాడు. అలాగే గుణ్ణం భాస్కరరావు టీడీపీ ఫ్లెక్సీలు అక్కడకు సమీపంలోనే ఫ్లెక్సీలు కట్టాడు. ఫ్లెక్సీల విషయమై ఇరువురూ తిట్టుకుని కొట్టుకుని రామచంద్రపురం ఏరియా ఆస్పత్రిలో వైద్యం నిమిత్తం చేరారు. ఏరియా ఆస్పత్రి నుంచి వచ్చిన ఫిర్యాదుపై పరస్పరం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

విశ్వసనీయతకు చిరునామా జగన్



పసలపూడిలో పెరిగిన పింఛ న్ల సొమ్ముతో లబ్ధిదారులు, వైఎస్సార్ సీపీ యువనేత పృథ్వీరాజ్, ప్రజాప్రతినిధులు

- వైఎస్సార్ సీపీ యువ నేత పృథ్వీరాజ్
- పసలపూడిలో పింఛన్ల పంపిణీ

రాయవరం: రాజకీయాల్లో విలువలు పాటించడం, విశ్వసనీయతకు, ఇచ్చిన మాటకు కట్టుబడటం వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికే సాధ్యమైందని, మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారని వైఎస్సార్‌సీపీ యువ నేత తోట పృథ్వీరాజ్ అన్నారు. మండలంలోని పసలపూడిలో శుక్రవారం నిర్వహించిన పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ కడలి పద్మావతి, ఉప సర్పంచ్ పోతంశెట్టి సాయిరామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పృథ్వీరాజ్ మాట్లాడారు.2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ సొమ్ము రూ.250ల వంతున పెంచుతూ నేడు రూ.3 వేలు లబ్ధిదారులకు ఇస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ మాట్లాడుతూ వృద్ధాప్యంలో అన్న అవ్వాతాతలకు, వితంతువులకు ఇలా అన్ని వర్గాల వారికి పింఛన్ సొమ్ము పెంచిన ప్రభుత్వం ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు పెరిగిన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు కోట శ్రీలక్ష్మి, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ చింతా రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమలంపూడి గంగాధరరెడ్డి, మండల బూత్ కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి, పార్టీ విప్ కర్రి విజేత, పార్టీ నేతలు పోతంశెట్టి సత్యస్వరూపరెడ్డి, మల్లిడి రామారెడ్డి, పోతంశెట్టి సత్తిబాబు పాల్గొన్నారు. మండలంలోని సోమేశ్వరం, లొల్ల గ్రామాల్లో పింఛన్ల పంపిణీ చేపట్టారు.

పేదల అభ్యున్నతే సీఎం జగన్ ధ్యేయం

మాచవరంలో గడప గడపకూ..



మాచవరంలో ఎమ్మెల్సీ త్రిమూర్తులుకు తిలకం దిద్దుతున్న మహిళ

రాయవరం: పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని, అటువంటి నేతను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైనా ఉందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. మండలంలోని మాచవరంలో శుక్రవారం సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, ఉప సర్పంచ్ పడాల వసంత్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో రైతులు, మహిళలు, దళితులు, బలహీన, మైనార్టీ వర్గాలకు ఎంతో మేలు చేశారన్నారు. గతంలో పింఛన్ల కోసం పంచాయతీల వద్ద పడిగాపులు పడే దుస్థితిని తొలగించి, ఇంటి వద్దకే ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు అందేలా చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు మధ్య ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలు గమనించాలన్నారు. గత నాలుగున్నరేళ్లుగా గ్రామంలో చేసిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఎమ్మెల్సీ త్రిమూర్తులకు ప్రజలకు అందజేసి, ఆశీర్వదించాలని కోరారు. పలు చోట్ల ప్రజలు ఎమ్మెల్సీ త్రిమూర్తులకు మంగళ హారతులు పట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట వైఎస్సార్ సీపీ నేత వేగుళ్ల పట్టాభిరామయ్యచౌదరి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కొవ్వూరి త్రినాథరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీపీ నౌడు వెంకటరమణ, రైతు విభాగం కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు ఆరిఫ్, వైస్ ఎంపీపీ కొవ్వూరి అమ్మిరెడ్డి, ఎంపీటీసీ పలివెల శోభన, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్లు సత్తి ఈశ్వరరెడ్డి, నల్లమిల్లి వీర్రాఘవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు మల్లిడి రామారెడ్డి, కత్తుల అప్పారావు, వెలగల సత్యనారాయణరెడ్డి, కందర్ప హనుమాన్, మల్లిడి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో విద్యకు పెద్దపీట



సచివాలయ ఆవరణలో బాలసభలో ప్రసంగిస్తున్న సర్పంచ్ ప్రసన్నమౌనిక

కాజులూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల మహిళా విభాగంనేత, గొల్లపాలెం సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక అన్నారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి చెల్లుబోయిన వేణుగోపాలరావు అధ్యక్షతన బాల సభ నిర్వహించారు. సర్పంచ్ ప్రసన్నమౌనిక మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యావసతులు మెరుగుపరచటం ద్వారా నూరుశాతం విద్యాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగనన్న రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. 'నాడు–నేడు' ద్వారా పాఠశాలలకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి వసుతులు సమృద్ధిగా సమకూరుడంతో పాటు విద్యార్థులకు అవసరమైన సామగ్రి కిట్ రూపంలో జగనన్న విద్యాకానుక ద్వారా అందిస్తుంటడంతో విద్యాప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి జగనన్నను సీఎంని చేయడం ద్వారా రాష్ట్రంలో విద్యాభివృద్ధి మరింత పురోగతి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాడి భువనేశ్వరీదేవి, వీఆర్వో వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది శివ, సాయి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సెర్ప్ సీఈవో దృష్టికి యానిమేటర్ల సమస్యలు



సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ సీఈవోకు విజ్ఞప్తి చేస్తున్న యానిమేటర్ల సంఘం సభ్యులు

రాయవరం: యానిమేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సెర్ప్ సీఈవో ఇంతియాజ్‌ను యానిమేటర్ల సంఘం కలిసింది. ఈ విషయాన్ని యానిమేటర్ల సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షురాలు ఎం.శ్రీదేవి శుక్రవారం విలేకరులకు తెలిపారు. కొన్ని మండలాల్లో యానిమేటర్లపై ఏపీఎంలు, క్లస్టర్ కో–ఆర్డినేటర్లు చేస్తున్న వేధింపులను ఇంతియాజ్ దృష్టికి తీసుకుని వెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే యానిమేటర్లకు కనీస వేతనం అమలు, బీమా సౌకర్యం, యూనిఫాం, ఐడీ కార్డులు, 5జీ మొబైల్స్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు శ్రీదేవి తెలిపారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సెర్ప్ సీఈవో ఇంతియాజ్ హామీ ఇచ్చినట్లు శ్రీదేవి తెలిపారు. యానిమేటర్ల సంఘం సెక్రటరీ ఆర్.వరలక్ష్మి, కోశాధికారి కె.కనకరత్నకుమారి, యూనియన్ నేతలు రమణి, కుసుమ, సౌందర్య తదితరులు సెర్ప్ సీఈవోను కలిసినట్లు ఆమె తెలిపారు.

వెదురుమూడిలో పింఛన్ల పంపిణీ

కపిలేశ్వరపురం: పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలుకోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ పార్టీ యువనేత, ఎమ్మెల్సీ తోట తనయుడు పృథ్వీరాజ్ అన్నారు. మండలంలోని వెదురుమూడిలో శుక్రవారం పెంచిన సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, సర్పంచ్ చోడే రామతులసి, వైస్ ఎంపీపీ గుణ్ణం భానుప్రసాద్, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు చోడే సూరిబాబు, నక్కా సింహాచలం పాల్గొన్నారు.

సినీ గేయ రచయిత సూర్యకు సత్కారం



సినీ గేయ రచయిత సూర్యను సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

అమలాపురం టౌన్: జిల్లా చేతివృత్తుల సంఘం ఆధ్వర్యంలో సినీ గేయ రచయిత, అమలాపురం రూరల్ మండలం సమనస గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు దాసరి శ్రీనివాస సూర్యను స్థానిక కూచిమంచి అగ్రహారంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయమూర్తి సభకు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి శ్రీశ్రీకళా వేదిక జిల్లా అధ్యక్షుడు సల్లా నరసింహమూర్తి మాట్లాడుతూ హృదయంలో ఆనందం నిండినప్పుడు, హృదయాన్ని హత్తుకునే పాట పుట్టదు, గుండెకు గాయమైనప్పుడే నిజమైన పాట పుడుతుందని అన్నారు. గత ఏడాదిలో విడుదలైన రెండు చిత్రాల్లో సూర్య రాసిన పాటలకు శ్రోతల ఆదరణ లభించిందన్నారు. అనంతరం సినీ గేయ రచయిత సూర్యను ఘనంగా సత్కరించారు. సంఘ గౌరవాధ్యక్షుడు డీఎస్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నేపల్లి భీమశంకరం, సంయుక్త కార్యదర్శి కరీముల్లా బాబా తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో పేదలకు భరోసా



ద్రాక్షారామలో లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ నూతన కార్డులతో పాటు మందులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



ద్రాక్షారామ జగన్న ఆరోగ్య సురక్షలో సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సత్యనారాయణ

రామచంద్రపురం రూరల్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్య రక్షణ నిమిత్తం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష 2.0లో ద్రాక్షారామ గ్రామ సచివాలయం–1 వద్ద శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ అంబటి భవాని రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఉప సర్పంచ్ పెన్నాడ బుచ్చిరాజు, జెడ్పీటీసీ మేర్నీడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ నరాల రాజ్యలక్ష్మి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ అహ్మద్ అలీషా, వార్డు సభ్యులు, ఎంపీడీఓ ఎస్.కీర్తి స్పందన, ఈఓపీఆర్డీ ఎస్.షెలత్ రాజు, పంచాయతీ కార్యదర్శి వలివేటి సూర్యసుబ్రహ్మణ్యం, వార్డు సభ్యులతో కలసి నూతనంగా ఆధునీకరించిన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో చర్మవ్యాధుల స్పెషలిస్ట్ డాక్టర్ జనరల్ సర్జన్ డాక్టర్ సౌమ్య, మండల వైద్యాధికారులు టీఎస్ఎస్ సందీప్‌నాయుడు, అలేఖ్యలు పాల్గొని 221 మందికి వైద్య సేవలు అందించారు. 103 మందికి 246 రకాల ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్య నిపుణుడు ఎంఈ అలీ 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేయడంతో పాటు శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఆపరేషన్‌లు చేయడానికి సహకరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పేషెంట్లను రిఫరల్ ఆసుపత్రులకు పంపాలి

రామచంద్రపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో వైద్య సేవలు పొందిన వారిలో అవసరమైన వారికి తదనంతర వైద్య సేవల నిమిత్తం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో చేర్పించి వారికి పూర్తి స్థాయిలో వైద్యం అందేలా కృషి చేయాలని వైద్య సిబ్బందిని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బీవీ సత్యనారాయణ శుక్రవారం ఆదేశించారు. ద్రాక్షారామ గ్రామ సచివాలయం–1 లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైద్య శిబిరంలో అందుతున్న సేవలు, చేస్తున్న ల్యాబ్ పరీక్షలు, అందిస్తున్న మందుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి పేషెంట్‌ను కేస్ స్టడీ డౌన్‌లోడ్ చేసి వైద్యుల వద్దకు పంపించాలని సూచించారు. వారి కేస్ స్టడీ, మందులు, ల్యాబ్ పరీక్షల ఫలితాల వివరాలు తదితరాలు ప్రభుత్వం అందజేసిన ఫోల్డర్ బ్యాగ్‌లలో పెట్టి అందించాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు కమల్ శేషు, నార్ని గంగాధర్, పీహెచ్ఎస్ వీరవేణి, హెచ్‌వీ సుబ్బలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అభ్యర్థుల విజయానికి పనిచేస్తా



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు

రామచంద్రపురం: త్వరలో ఏపీలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థుల తరఫున, ముఖ్యంగా రామచంద్రపురంలో ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ తనయుడు సూర్యప్రకాశ్ విజయానికి ప్రచారం చేస్తానని పాండిచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీ బోస్, సూర్యప్రకాశ్‌లను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబానికి మంచి మిత్రులైన పిల్లి సుభాష్‌చంద్రబోస్ తనయుడు పిల్లి సూర్య ప్రకాష్‌కు రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్‌గా నియమించటంపై సీఎం జగన్‌కి కృష్ణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిబద్ధత నిజాయితీతో ప్రజలకు మంచి సేవలందించే ఎంపీ బోస్ తనకు మంచి మిత్రులు అని ఇద్దరి భావాలు ఒకటేనన్నారు. తన భావాలకు సరిపడా అభ్యర్థి ఉన్న ప్రతి చోట వైసీపీ అభ్యర్థి విజయం కోసం ప్రసారం చేస్తానన్నారు. 175 నియోజకవర్గంలో ప్రలోభాలకు తావి లేకుండా ఈ విధంగా సర్వే చేయించి సీట్లు కేటాయించడం వల్ల ప్రజలకు, పార్టీకి మంచి జరుగుతుందని అన్నారు. రామచంద్రపురం నియోజవర్గంలో వైఎస్సార్ సీపీ నుంచి పిల్లి సూర్యప్రకాష్ 'గెలుపునకు సహకరిస్తూ ప్రసారం చేస్తానన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు సూర్యప్రకాష్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

వైభవంగా స్వామి వార్ల గ్రామోత్సవం

మామిడికుదురు: ధనుర్మాసం సందర్భంగా ఈదరాడలో ఉమా సోమేశ్వర స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి వార్ల గ్రామోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు, బాణసంచా కాల్పులు, భక్తుల కోలాహం నడుమ గ్రామోత్సవం ఆద్యంతం వైభవంగా నిర్వహించారు. ధనుర్మాసంలో నెలరోజుల పాటు స్వామి వార్ల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ప్రతి రోజు స్వామి వార్ల ఉత్సవ మూర్తులను ఊరేగిస్తూ గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఈ గ్రామోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.